బొడ్రాయి

'బొడ్రాయి' పేజీ కోసం సమకాలీన అంశాలపై వ్యాసాలను ఈ చిరునామాకు పంపించండి. మీ వ్యాసం 700 పదాలకు మించకుండా ఉండాలి.
చిరునామా: 8-2-603, 1/7,8,9 కృష్ణాపురం, రోడ్ నం.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
e-mail: editpage@ntnews.com

తెలంగాణ రాత మార్చిన విధాత

ఒకప్పటి ఉద్యమాల తెలంగాణ ఇప్పుడు ఉజ్వల తెలంగాణగా మారింది. అసలు తెలంగాణ ఏర్పాటు సాధ్యమేనా అనేఅనుమానాల నుంచి 'ఇదీ తెలంగాణ' అంటే అనేవిధంగా ఆదర్శంగా తయారైంది. 60 ఏండ్ల నాటి కల నిజమై అప్పుడే దశాబ్దంలోకి అడుగుపెట్టింది. సర్వతోముఖాభివృద్ధితో దూసుకుపోతున్న తెలంగాణను చూసినవారంతా నాటి ఉద్యమంలోమేమున్నామంటే మేమున్నామని చెప్పుకొంటున్నారు. కానీ వారిలో చాలామంది తెలంగాణ సాధ్యమైతదని, అద్భుత ప్రగతిని సాధిస్తుందని ఏ మాత్రం ఊహించలే. ఒక్కడంటే ఒక్కడే తెలంగాణ వస్తది. అది బంగారు తెలంగాణగా మారుతదని నమ్మిండు. ఆ ఒక్కడే బక్క పలచని... ఉక్కు సంకల్పం కలిగిన వ్యక్తి కేసీఆర్.



మలిదశ తెలంగాణ ఉద్యమం ప్రారంభమైనప్పుడు ఎన్నో అనుమానాలు, ఎన్నెన్నో అపోహలు. తొలిదశలో కానిది, ఇప్పుడైతదా అని పెదవి విరుపులు. అయితే తొలిదశ ఉద్యమాన్ని చూసినవారికి ఈ అనుమానం రావటాన్ని తప్పుబట్టలేం. ఎందుకంటే ఆ ఉద్యమం జరిగిన స్థాయి అలాంటిది. ఎంతోమంది ఉద్ధండులు ఆ ఉద్యమంలో పాల్గొన్నారు. మొత్తం తెలంగాణ సమాజమే ఆ ఉద్యమం వెంట నడిచింది. ఎంతోమంది విద్యార్థులు అమరులయ్యారు. నాటి ఉద్యమం ధాటికి ఇక తెలంగాణ వచ్చుడే అన్నట్టు పరిస్థితులు కనిపించాయి. కానీ అప్పటి ఆంధ్రా లాబీ, పొలిటకల్ పవర్ ముందు ఉద్యమం ఓడిపోయింది. ఆ ప్రభావంతో మళ్లీ తెలంగాణ మాట ఎత్తాలన్నా, ఆ నినాదం తీసుకోవాలన్నా ధైర్యం చేయలేని పరిస్థితి.

అక్కడొక్కరు, ఇక్కడొక్కరు తెలంగాణ కోసం పోరాడటమే తప్ప రాష్ట్రం వస్తదని నమ్మినవారు లేరు. అలాంటి సమయంలో కేసీఆర్ 'నేను తెస్తాను తెలంగాణ' అంటూ ముందుకు వచ్చిండు. తెలంగాణ కోసం ఏకంగా ఓ పార్టినే పెట్టిండు. ఆయన ప్రకటన చూసి చాలామంది జోకులు వేసిన్రు. కానీ కేసీఆర్‌కు మాత్రం ఫుల్ క్లారిటీ ఉంది. తెలంగాణ ఉద్యమం స్టార్ట్ చేయకముందే రోజుల తరబడి ఉద్యమ వంధా కోసం మేధోమథనం చేసిండు.

తొలిదశ ఉద్యమంలో జరిగిన పొరపాట్లను ఈసారి పునరావృతం కావొద్దని తలచిండు. నాటి ఉద్యమంలో తెలంగాణ కాంక్ష ప్రజల్లో బలంగా ఉన్నది. కానీ దాన్ని నడిపించే సరైన నాయకత్వం లేకుండే. ఈ లోటును కేసీఆర్ గుర్తించిండు. రాజకీయ పోరాటం ద్వారానే తెలంగాణ సాధ్యమైతదనే నిర్ణయానికి వచ్చాకే టీఆర్ఎస్‌ను మొదలుపెట్టిండు. కేసీఆర్ ఎప్పుడైతే టీఆర్ఎస్ పార్టీ స్టార్ట్ చేసిండో అప్పుడు మళ్లోసారి తెలంగాణ వాదం తెరపైకి వచ్చింది. అంతవరకు ఓకే. కానీ నిజంగా మాట్లాడుకుంటే తెలంగాణ సాధ్యమైతదని నమ్మిన వాళ్లెంతమంది? కచ్చితంగా చెప్పుకోవాలంటే కేసీఆర్ ఒక్కరే. ఆ ఒక్కడు మాత్రమే నిద్రలోంచి లేపి అడిగినా సరే తెలంగాణ సాధ్యమేనంటుండే. కానీ చాలామందికి అనుమానాలుండే. ముఖ్యంగా హైదరాబాద్‌తో కూడిన తెలంగాణ అనేది జరిగే పని కాదన్నది వాళ్ల అభిప్రాయం. పైగా తెలంగాణను అడ్డుకునేందుకు సీమాంధ్రులకు కావాల్సిన రాజకీయ, మీడియా, ఆర్థిక బలం పుష్కలంగానే ఉన్నది. ఇక మన దేశం ప్రజాస్వామ్యం. ఇక్కడ పొలిటికల్ నంబర్ గేమ్‌దే కీలక పాత్ర. కనీసం ఎంపీ, ఎమ్మెల్యే స్థానాలు ఎక్కువున్నా తెలంగాణను అడుగగలం. కానీ రాజకీయ లెక్కలుచూసినా సరే... ఆంధ్రా, రాయలసీమనే బలంగా ఉన్నది. అందుకే చాలామందికి తెలంగాణ వస్తదన్న నమ్మకం లేకుండే. మరి కేసీఆర్‌కు ఎందుకంత గట్టి నమ్మకమంటే. వీరులకుండే లక్షణమే అది. మిగతా వారి కన్నా భిన్నంగా ఆలోచించటమే కేసీఆర్ ప్రత్యేకత. తెలంగాణ ఉద్యమం కోసం రాజకీయ పార్టీ పెట్టిన వెంటనే తెలంగాణ వచ్చేస్తదని ఆయనేమీ భావించలే. తెలంగాణ విషయంలో కేసీఆర్ తొందరపడలేదు. ఓ మూడు, నాలుగేండ్లు ప్రయత్నం చేసి రాకపోతే మరోదారి అనుకోలేదు. 'కేసీఆర్ చచ్చుడో... తెలంగాణ వచ్చుడో' అనే ముందుకు కదిలిండు. ఉద్యమం నుంచి పక్కకు తప్పుకుంటే రాళ్లతో కొట్టి చంపడని ప్రజలతోనే అన్నారు. గతంలో ఏ నాయకుడు కూడా ఇంత ధైర్యంగా స్టేట్‌మెంట్ ఇవ్వలేదు. లక్ష్యంపై ఎంత స్పష్టత ఉంటే ఇలాంటి ప్రకటన చేసి ఉంటారో అర్థం చేసుకోవచ్చు.

తెలంగాణ సాధన కోసం కేసీఆర్ ఎక్కని మెట్టు లేదు, తొక్కని గడప లేదు. ఆనాటి ఉద్యమంలో ఎన్నెన్ని సంఘటనలు జరిగాయో అందరికి తెలిసిందే. ఎలాంటి గడ్డు పరిస్థితి ఎదురైనా సరే ఉద్యమ ఆకాంక్షను మాత్రం సజీవంగా ఉంచిండు కేసీఆర్. ఆ క్రమంలోనే ఆయన వేచి చూసిన సమయం రానే వచ్చింది. అదే 2009 డిసెంబర్ నాటి తెలంగాణ ప్రకటన. అగో అప్పటి దాకా తెలంగాణ రానే రాదనుకున్న వాళ్లంతా ఒక్కసారిగా షాక్‌కు గురైన సందర్భమది. తెలంగాణ ప్రకటన నిజంగానే వచ్చిందా అంటూ గిల్లుకొని మరి చూసుకున్నారు. ఐతే రాదనుకున్న తెలంగాణ ప్రకటన చూసి సీమాంధ్ర నాయకులు కుట్రలు స్టార్ట్ చేసిన్రు. అగో గప్పుడు ఒక్కటైంది మొత్తం తెలంగాణ సమాజం.

రచ్చ దినేష్
8978740475

ఉన్నోళ్లు, లేనోళ్లు, ఆ పార్టీ, ఈ పార్టీ, చిన్నోళ్లు, పెద్దోళ్లు మొత్తం సబ్బండ వర్గాలు ఒక్కటైనయి. ఎట్ల తెలంగాణ రాదో చూస్తామని బరిగీసి కొట్లాడతామంటూ కేసీఆర్‌కు వెయ్యి ఏనుగుల బలం తెచ్చిపెట్టినయ్. అప్పటి దాకా తెలంగాణ వస్తదని నమ్మిన ఒక్కడంటే ఒక్కడు కేసీఆర్ మాత్రమే. ఆ నమ్మకంతో చేసిన పోరాటంతో మొత్తం తెలంగాణ సమాజమే తెలంగాణ కచ్చితంగా వచ్చి తీరుతుందని నమ్మటం షురూ చేసింది. అంటే ఎంత మార్పో చూడండి. తాను ఒక్కడు మాత్రమే నమ్మిన తెలంగాణ రాష్ట్ర కాంక్షను కోట్లాది మందితో జై తెలంగాణ అనిపించటమంటే మామూలు విషయమా. మలిదశ తెలంగాణ ఉద్యమం కర్త, కర్మ, క్రియ అన్ని కూడా కేసీఆరే. అందులో ఎవరికీ ఎలాంటి సందేహం లేదు. కేసీఆర్ కాకుండా ఇంకెవరైనా ఉద్యమ నాయకుడై ఉంటే తెలంగాణ రాకపోయే దన్నది అక్షరసత్యం. కేసీఆర్ ఒక సంకల్పం తీసుకుంటే దాని మీద ఎంత గొప్పగా పనిచేస్తారో తెలిపిన సంఘటనే తెలంగాణ ఉద్యమం.

గుప్పెడు మందితో ప్రారంభమై కోట్లాది మంది నినాదంగా తెలంగాణ మారిందంటే అది కేసీఆర్ ఘనతే. ఆధునిక భారతదేశం చూసిన అత్యద్భుతమైన ఓ పోరాటం కేసీఆర్ ఆధ్వర్యంలోని తెలంగాణ ఉద్యమం. 2009 వరకు అతడే ఒక సైన్యం. ఆ తర్వాత కేసీఆర్ అంటే మొత్తం తెలంగాణ. అట్ల ఎంతోమంది జీవితకాలంలో కూడా సాధ్యం కాని లక్ష్యం కేసీఆర్‌కు సాకారమైంది.

ప్రత్యేక రాష్ట్ర సాధన తర్వాత కూడా కేసీఆర్ సంతృప్తి చెందలే. పునర్నిర్మాణ బాధ్యత కూడా భుజాన వేసుకున్నారు. తెలంగాణ వస్తే ఏ సమస్యలు వస్తాయని అప్పట్లో చాలా మంది చెప్పిన్రో వాటన్నింటిని సవాల్ గా తీసుకొని పరిష్కరిస్తున్నారు. తెలంగాణ అసాధ్యమంటే ఏ విధంగా సాధించారో, పునర్నిర్మాణ ప్రక్రియలోనూ అసాధ్యమన్న చాలా విషయాలను సాధించి చూపిస్తున్నారు. ఇప్పుడు అన్ని రంగాల్లో తెలంగాణ నంబర్ వన్ స్థాయిలో ఉన్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ సీఎం కాకపోయి ఉంటే కచ్చితంగా ఇప్పుడు చూస్తున్న ఉజ్వల తెలంగాణను మనం చూసేవాళ్లం కాదు. దేశంలో తెలంగాణ నంబర్‌వన్ కావటం గ్యారెంటీ అని నమ్ముతున్న వ్యక్తి కేసీఆర్ మాత్రమే. అందుకే మరోసారి ప్రజలు ఆయనకే పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారు.

పరిపక్వత లేని జాతీయ నేతలు

రాజకీయ నాయకులు మాట్లాడే తీరే వారి భవిష్యత్తును నిర్ణయిస్తాయి. అనాలోచితంగా మాట్లాడేవారికి ప్రజల్లో కనీస గౌరవం దక్కదు. అనుభవం, పరిపక్వత, వ్యూహాత్మకంగా ఆలోచించడం, పాలించే సామర్థ్యం, ఉన్నది ఉన్నట్టుగా, లేని లోటు పాట్లను ఒప్పుకోవడం లాంటి లక్షణాలున్న నాయకులే నిజమైన నాయకులు. అలాంటి నాయకులనే ప్రజలు కోరుకుంటారు.

రాజకీయ పార్టీలు ఇటీవల చేసే భాషణల్లో విపరీత ధోరణి పెచ్చుమీరుతున్నట్టుగా అనిపిస్తున్నది. బీజేపీలో సీనియర్ నాయకుడు, దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇటీవల హైదరాబాద్ సభలో 'తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఒక్క కేసీఆర్ కుటుంబమే అభివృద్ధి చెందింద' నడం ఆయన స్థాయికి తగిన మాటలు కావు. ఏ రంగం అభివృద్ధికి నోచుకోలేదో చెప్పి, వాటిని అధిగమిస్తామని చెప్పవచ్చు. కానీ ఒక కుటుంబం మీద ఆరోపణ చేయడం సమ్మతమైంది కాదు.

బీజేపీ నాయకురాలు డీకే అరుణ 'ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చనందుకు ముక్కునేలకు రాసి ప్రజలను క్షమాపణ అడగాలి' అంటూ ఆరోపించారు. చిన్నప్పుడు ఏదైనా తప్పుచేస్తే ముక్కునేలకు రాయడమన్నది ఒక శిక్షగా ఉండేది. హామీలు నెరవేర్చక పోవడమనేది తప్పుకాదు. నేరం అంత కంటే కాదు. ఆమరణ నిరాహార దీక్ష చేసి, రాష్ట్రాన్ని సాధించిన ఒక వ్యక్తికి సహజంగానే మన రాష్ట్రాన్ని దేశంలోనే ఉన్నతంగా తీర్చిదిద్దాలన్న బలమైన కోరిక ఉంటుంది.

అలా ఇచ్చిన హామీల్లో 90 శాతం పూర్తి చేసి, ఇవ్వని హామీలను కూడా నెరవేర్చిన ఘనత ఒక్క సీఎం కేసీఆర్‌కే దక్కింది. హామీ నెరవేర్చకుంటే ముక్కు నేలకు రాయడమే శిక్ష అనుకుంటే, ముందుగా ప్రధాని ఆ పని చేయాలి. ప్రధానిగా ప్రమాణ స్వీకారం కాగానే, దేశంలోని నల్ల ధనాన్ని వెలికితీసి, ప్రజలం దరికీ ఒక్కొక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తానన్నా రు. ఎంత మంది ఖాతాలో వేశారో తెలియదు. నిజంగానే వేసి ఉంటారేమో? లేకుంటే ఆవిడ అంత ధైర్యంగా అలా అంటారా?

కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి.. కేసీఆర్ ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారు' అంటూ ఆరోపించారు. ఈ ప్రభుత్వం సంక్షేమాన్నే విస్మరిస్తే నీతిఆయోగ్ ప్రకారం ఐదేండ్లలోనే తెలంగాణలో పేదరికం 7.3 శాతం నిటారుగా క్షీణించినట్టు పేర్కొన్నది. ముఖ్యంగా గ్రామీణ ప్రజల జీవన ప్రమాణం 12 శాతం పెరిగిందని కూడా తెలిపింది. మరి ఈ గణాంకాల సంగతేందన్నట్టు?

తెలంగాణ ఎన్నికల ఇన్‌చార్జీ జావదేకర్ లాంటి సీనియర్ నాయకుడు ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సభలో 'కేసీఆర్ గత పదేండ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు' అంటూ ఆవేశంగా మాట్లాడారు. ఒక జాతీయ నాయకుడు ఇలా మాట్లాడవచ్చా? నిజంగానే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రం నాశనమైందా? అభివృద్ధి చెందిందా? వీరికి కూడా తెలియదా? రాష్ట్రం సాధించిన ప్రగతికే కదా జాతీయ అవార్డులు దక్కుతున్నది. ఆ మాత్రం అవగాహన లేకుండా మాట్లాడితే ప్రజలు నమ్ముతారా?

జాతీయ నాయకులకు మన రాష్ట్రంలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి గురించి అంతగా తెలియక పోవచ్చు. కానీ స్థానిక నాయకులు నిజమేదో, అబద్ధమేదో వివరించాలి కదా? వేలాదిమంది పాల్గొనే సభలో రాష్ట్రం స్థితిగతులేంటివన్న విశ్లేషణ చేయకుండానే మాట్లాడితే ప్రజలు అర్థం చేసుకోలేరా?

బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకనే కదా దేశంలోనే అత్యధికంగా ధాన్యం పండించింది. గతంలో బీడు బారిన పొలాలు, ఏండ్లకేండ్లు నీటి వనరులు లేక పడావు బెట్టిన పొలాలే , పచ్చగా ఏపుగా సమృద్ధిగా ఏటా 2, 3 పంటలు పండిస్తూ రైతన్నల కండ్లల్లో కాంతులు మెరవడం సర్వనాశనం చేసినట్టా? మండు టెండల్లో కూడా చెరువులు మత్తళ్లు దుంకటం, వానకాలం రాక ముందే రైతులు దుక్కిళ్ళు దున్నడం సర్వనాశనం అయినట్టా? రైతులు చనిపోతే వారికి బీమా ఇచ్చి కుటుంబాన్ని కాపాడడం సర్వనాశనం చేసినట్టా?

కేంద్ర వాటర్ కమిషన్ విడుదల చేసిన వివరాల ప్రకారం గత పదేండ్ల సగటు నీటి నిల్వల్లో తెలంగాణ 64.3 శాతంతో మొదటి స్థానంలో ఉండగా రెండవ స్థానంలో గుజరాత్ 14.6 శాతంతో ఉండడం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసినట్టా? విజ్ఞత గల వ్యక్తులు ఆలోచించాలి.

నిజానికి బీజేపీకి తెలంగాణలో అసలు క్యాడరే లేదు. ఓ ఇద్దరు, ముగ్గురు చోటా, మోటా నాయకులున్నారేమో గాని, గట్టిగా, గంప గుత్తగా తప్పనిసరిగా బీజేపీకే ఓటు వేసేవాళ్ళు బహు కొద్దిమంది ఉండవచ్చు. అట్లాంటి క్యాడరే లేని పార్టీ ఈసారి మా ప్రభుత్వమే రాజ్యమేలుతుందంటే నమ్మశక్యమా?

మన ప్రధాని తన ప్రసంగంలో 'గతంలో ఒక గుజరాతి వచ్చి మీకు స్వాతంత్ర్యం ఇచ్చారు. ఇప్పుడు ఈ గుజరాతి వచ్చి వికాసాన్ని కల్పిస్తాడు' అన్న మాటలు, గల్లీల్లో ఉన్న, చిల్లర మల్లర నాయకులకే తగును. ఒక ప్రధాని నోటి నుంచి ఇట్లాంటి విభజన చేసే మాటలు ఈ దేశ ప్రజలు ఎన్నడూ ఊహించలేదు. దేశ ప్రధానే ప్రజలను విడగొట్టే మాటలు మాట్లాడితే మన దేశం పరువే పోయినట్టు అనిపిస్తున్నది.

బీజేపీ నాయకులు తమ పార్టీని క్షేత్రస్థాయిలో పటిష్ట పరుచుకుని, అన్ని స్థానాల్లో పోటీచేసే నాయకులను తయారు చేసుకొని, వారివారి సామర్థ్యాలను, పరిపక్వతను పెంచుకుని ఈ రాష్ట్రాన్ని ఏలుదామన్న కలలు కంటే బాగుంటుందేమో? బీజేపీ నాయకులు ఆలోచించుకోవాలి. లేదంటే మొదటికే మోసం వస్తుంది.

డాక్టర్ మాచెర్ల వాణీ మనోహర్
9989620452

'రిచ్ డాడ్' కేసీఆర్

ఆలోచనలు గొప్పగా ఉంటేనే మనం కూడా ఆ స్థాయిని అందుకుంటామని నిరూపించారు సీఎం కేసీఆర్. సంపదను సృష్టించే పద్ధతుల గురించి పద్దులు వేస్తూ కూర్చుంటే పనులు కావు, పనులు ప్రారంభిస్తే కదా ముందుకు ఎలా వెళ్లాలో తెలిసేది. ఇదే విధానాన్ని తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తునకగా చేసేందుకు అమలుచేశారు కేసీఆర్. 'రిచ్ డాడ్ పూర్ డాడ్' అనే పుస్తకంలో ఎన్నో ఆర్థికపరమైన పాఠాలు మనం చూడవచ్చు. అందులో ధనవంతులు సంపాదించుకోవడం కోసం పనిచేయరు. పని పెట్టు కొని డబ్బు సంపాదిస్తారు. కానీ, ఇక్కడ మన ముఖ్యమంత్రి కేసీఆర్ సంపదను మనమే సృష్టించుకోవాలని చెప్తుంటారు. అందుకే ఆయనను 'తెలంగాణ రిచ్ డాడ్' అని పిలుచుకుంటాం.

ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలు గొప్పగా, పెద్దగా, భవిష్యత్తుతరాలకు ఉపయోగపడేలా ఉంటాయి. తెలంగాణ ఏర్పడే నాటికి రాష్ట్ర ప్రభుత్వం వద్ద బడ్జెట్ చెప్పుకోవడానికి ఏమీ లేదు. కానీ, ఇక్కడ ప్రాజెక్టులు, పథకాల అమలును చేసి చూపించారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకుని ఆలోచనా విధానాలను అమలు చేస్తే సంపదను మనం కూడా సృష్టించగలమని నిరూపిం చారు. ముఖ్యంగా మిషన్ భగీరథ పథకం అమలు కోసం సీఎం కేసీఆర్ చేసిన ఓ అద్భుతమైన ఆలోచన ఇప్పుడు ప్రతి ఇంటికి నల్లా ద్వారా తాగునీరు అందిస్తున్నది.

అందుకే ఆయనను అపర భగీరథుడని అంటాం. ఇక్కడ ఆయన ప్రాజెక్టుకు ఆయ్యే ఖర్చు గురించి ఆలోచించలేదు. ప్రాజెక్టు ఎంతమంది ప్రజలకు ఉపయోగపడుతుందనే విషయాన్ని దూరదృష్టితో చూశారు. ఈ ప్రాజెక్టుకు అయ్యే ఖర్చును మనమే సృష్టించుకోవాలని, సృష్టించగ లమని నిరూపించారు. ఇప్పుడు రాష్ట్రంలో ఏ ఇంటికి వెళ్లినా మిషన్ భగీరథ పైపులు దర్శనమిస్తుంటాయి. దీన్నిబట్టే మనం అర్థం చేసుకోవచ్చు సంపదను సృష్టించడంలో మన ముఖ్యమంత్రి ఎంతటి సమర్థుడోనని.

ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలు ముందునుంచే ఎంతో గొప్పగా ఉంటాయి. తెలంగాణ పాలనా సౌధమైన సచివాలయాన్ని పునర్నిర్మించడంలోనూ విజయవంతమయ్యారు. చాలీచాలని గదులతో ఉండే సచివాలయం స్థానంలో రాష్ట్రంలో నుంచి వచ్చే ప్రజలకు కూడా సౌకర్యవంతంగా ఉండేలా నిర్మాణం చేపట్టి పూర్తిచేశారు. ఈ భవనానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం అని నామకరణం చేశారు. ఆ పక్కనే గతంలో ఎన్నడూ లేనివిధంగా 125 అడుగుల అంబేద్కర్ భారీ విగ్రహాన్ని నిర్మించి, ఆవిష్కరించారు. మన ఆలోచనలకు పదునుపెడితే ఎంతటి సమస్యనైనా ఎదురించి, పరిష్కరించుకోవచ్చని చెప్తుంటారు ముఖ్యమంత్రి కేసీఆర్. ఏదైనా పనిని మొదలు పెట్టిన ప్పుడు అది మనకు ఎంతవరకు ఉపయోగపడుతుంది, ఎలా ఉపయోగపడుతుందని చూసుకోవాలి. డబ్బు మన కోసం పని చేయాలి కానీ, డబ్బు కోసం మనం పని చేయకూడదంటారాయన. చేసే పని ఆదాయాన్ని సృష్టించేలా చేయాలంటారు. ఆర్థిక విలువలకు చోటు ఇస్తూనే సంపద ఎలా సృష్టించుకోవచ్చనే విషయాన్ని సీఎం కేసీఆర్‌ను చూసి నేర్చుకోవచ్చు.

ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ ప్రాజెక్టు ప్రారంభించినా దానికి సంబంధించిన వ్యూహాలను సన్నిహిత నాయకులు, సంబంధిత అధికారులకు తెలియజేస్తారు. ఇది సాధ్యం కాదన్నవారు కూడా ముక్కున వేలేసుకునేవిధంగా వ్యూహరచనలు రూపొందిస్తారు.

లోటుబడ్జెట్ అన్న వారి నోటితోనే 'ఆర్థిక బాంధవుడు' అని పిలిపించుకునే నాయకుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్. ఆయన మొదలుపెట్టిన ఏ ప్రాజెక్టులోనైనా, పథకంలోనైనా ఇప్పటివరకు వెనుకడుగు వేసింది లేదు. పని ప్రారంభించే ముందు లెక్కలు వేసుకోవడం ఆయనకు అలవాటు లేదు. పని మొదలుపెట్టి దాని కోసం సంపదను సృష్టించాలని చెప్తారు. అందుకే మన ముఖ్యమంత్రి కేసీఆర్ 'తెలంగాణ రిచ్‌డాడ్' అయ్యారు.

ముచ్చటగా మూ డోసారి ఎన్నికల బరిలో దిగిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టో లో చెప్పిన పథకాలకు బడ్జెట్ ఎ లా తీసుకువస్తారని ప్రశ్నించే ప్రతి పక్ష నాయకులకు ఇంకా అర్థం కాని విషయమే ఆయన ఆలోచనలు. సంపదకోసం వెతుక్కోవడం కాదు, సంపదను సృష్టించుకోవాలనే ఆలోచనా విధానాలే తెలంగాణ రిచ్‌డాడ్ ప్రత్యేకం.

రాపల్లి శోభన్ కుమార్
97055 54437

గ్యారెంటీలకు ఎవరు గ్యారెంటీ ?

కాంగ్రెస్ పార్టీ అధినేతలు సోనియా, రాహుల్, ప్రియాంకా గాంధీలు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇప్పటికే ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు తోడుగా మరి కొన్ని గ్యారెంటీలను రాష్ట్ర పర్యటనలో ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం వరుస గ్యారెంటీలను ప్రకటిస్తున్నా వాటిపై తెలంగాణ రాష్ట్ర ప్రజల్లో ఇంతవరకు సానుకూల స్పందన కనిపించకపోవడం గమనార్హం. వార్తా మాధ్యమాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. పర్యవసానంగా మారుమూల గ్రామాల్లోని ప్రజలకు సైతం విషయ పరిజ్ఞానం విరివిగా పెరిగింది. ఈ పరిణామాలతో ఎన్నికల సమయంలో వివిధ రాజకీయ పార్టీల అధినేతలు ఇచ్చే హామీలను ప్రజలు గతంలో వలె గుడ్డిగా నమ్మే పరిస్థితి ప్రస్తుతం లేదు. హామీలు ఇచ్చే వారి నిబద్ధత, కార్యదక్షతతో పాటు హామీల అమల్లో సాధ్యాసాధ్యాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి తాము ఎవరి హామీలు నమ్మవచ్చో ప్రజలు నిర్ణయించుకుంటున్నారు.

గత నాలుగు దశాబ్దాల్లో నాటి ఉమ్మడి రాష్ట్రంలో, ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీల ప్రభావం అమాంతం పెరిగింది. దీంతో బాధ్యతాయుతమైన స్థానిక రాష్ట్ర నాయకత్వం మాటకు ప్రజలు విలువనిచ్చే పరిస్థితి ఏర్పడింది. జాతీయ పార్టీల్లో కూడా రాష్ట్ర స్థాయిలో ప్రజలను ప్రభావితం చేసే రాష్ట్ర నాయకులు ఒక్కరైనా ఉన్నప్పుడే ఆ రాష్ట్రాల్లో జాతీయ పార్టీలు మనుగడ సాగించే పరిస్థితి ప్రస్తుతం ఏర్పడింది. ఈ పరిస్థితి తెలంగాణ రాష్ట్రంతో పాటు ఏపీ, తమిళనాడు, కర్ణాటక లాంటి దక్షిణాది రాష్ట్రాల్లో గత నలభై ఏండ్లుగా కొనసాగుతుండటం గమనార్హం. 2004, 2009 వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రెండుసార్లు విజయం సాధించి ఉమ్మడి రాష్ట్రాన్ని పదేండ్లు పాలించింది.

2004 ఎన్నికలకు ముందు అప్పటి కాంగ్రెస్ సీనియర్ నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో చేసిన పాదయాత్ర ద్వారా ప్రజలకు అనేక హామీలిచ్చారు. ఆయన మాటలను విశ్వసించిన ప్రజలు ఆ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. అలా రెండుసార్లు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అదేవిధంగా ఇటీవల కర్ణాటక శాసనసభ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ విజయం సాధించింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అధిష్ఠానం ఐదు గ్యారెంటీలను హామీగా ఇచ్చింది. ఆ గ్యారెంటీల వల్లే కర్ణాటకలో విజయం సాధించామని కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నారు. అందుకే తెలంగాణలోనూ ఆరు గ్యారెంటీల పేరుతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. గ్యారెంటీల వల్లే కర్ణాటకలో గెలిచామని భావించడం కాంగ్రెస్ అవగాహనా రాహిత్యాన్ని తేటతెల్లం జేస్తున్నది. తన అపార అనుభవంతో కర్ణాటక ప్రజలను ప్రభావితం చేయగలిగిన సిద్ధరామయ్య లాంటి నేతకు డీకే శివకుమార్ లాంటి ఆర్థిక పుష్టి కలిగిన నేత ఆ ఎన్నికల్లో తోడయ్యారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఆ ఐదు గ్యారెంటీలను తాము అమలు చేస్తామని వారిరువురు ప్రజలకు గ్యారెంటీ ఇచ్చారు. వారిని విశ్వసించిన కర్ణాటక ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారనేది అక్షర సత్యం.

ఎన్నికల సమయంలో రాష్ట్రాలకు వచ్చి ప్రజలకు హామీలనిచ్చే ఢిల్లీ నాయకులను ప్రజలు పరిగణనలోకి తీసుకునే పరిస్థితి దక్షిణాది రాష్ట్రాల్లో లేదనేది నిర్వివాదాంశం. ఆ పరిస్థితి ఇందిరా గాంధీతోనే ముగిసిందని కచ్చితంగా చెప్పవచ్చు. కాంగ్రెస్ జాతీయ నాయకత్వం గత దశాబ్ద కాలంగా నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీని సమర్థవంతంగా ఎదుర్కోలేకపోతుందనే వార్తలు దేశవ్యాప్తంగా బలంగా వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి వస్తుందన్న గ్యారెంటీ ఇప్పటి వరకు లేదు.

తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర కాంగ్రెస్, బీజేపీల భాగస్వామ్యం అంతంత మాత్రం కావడంతో కేసీఆర్‌కే రెండుసార్లు తెలంగాణ ప్రజలు పట్టం కట్టారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు కేసీఆర్ దశాబ్దానికి పైగా అలుపెరుగని వీరోచిత పోరాటం చేశారనేది జగమెరిగిన సత్యం. అందువల్లే తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్‌ను పేటెంట్‌గా భావించి ప్రజలు కేసీఆర్‌కు రెండుసార్లు అధికారం ఇచ్చారు. కేసీఆర్ ఇచ్చిన హామీలతోపాటు, ఇవ్వని అనేక హామీలను కూడా నెరవేర్చారు. దీంతో ప్రజలు ఆయనకే వరుస అవకాశాలు ఇచ్చారు. తెలంగాణ కాంగ్రెస్‌లో అనేక మంది పేరు పొందిన నేతలున్నారు. కానీ వారిలో రాష్ట్ర ప్రజలను ప్రభావితం చేయగలిగిన నిబద్ధత, అనుభవజ్ఞుడైన నేత ఒక్కరూ లేరు. మరోవైపు సిద్ధరామయ్యలాంటి సీనియర్ నాయకుడు కర్ణాటక ప్రజలకు ఇచ్చిన ఐదు గ్యారెంటీలను అమలుచేయటంలో విఫలమైనట్టు అనేకరకాల వార్తలు వినిపిస్తున్నాయి. కర్ణాటక రైతులు సైతం తెలంగాణలో కాంగ్రెస్ నాయకులు పోటీ చేస్తున్న నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్నారు.

ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ ఇచ్చే గ్యారెంటీలను అమలు పరిచే గ్యారెంటీ ప్రాతిపదిక ఏమిటీ? దానికి గ్యారెంటీ ఎవరు? అనే ప్రశ్నలు తెలంగాణ ప్రజల్లో మెదులుతున్నాయి. అలాగే రాష్ట్రంలో ఉన్న 30 లక్షల మంది నిరుద్యోగులకు ఒక్కొక్కరికి రూ.5లక్షలు ఇవ్వటం కాంగ్రెస్‌కు ఎలా సాధ్యమవుతుంది. లక్షలాదిమంది విద్యార్థులకు లక్ష విలువచేసే ఎలక్ట్రిక్ బైక్ ఇవ్వటం సాధ్యమేనా? ఇది ఆర్థిక నిపుణులకు కూడా అంతుచిక్కటం లేదు. ఇవ్వేకాదు ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు పెంచటం సాధ్యమయ్యే పనికాదు.

ఇక ఉమ్మడి రాష్ట్రంలో సుదీర్ఘకాలం కాంగ్రెస్